



# కరపత్రం

SINCE 2014

బుధవారం ఆగస్ట్ 20 2025 | సంపుటి :0 | సంచిక :305 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




"అమెరికా ద్వంద్వ వైఖరి బయటపడింది. మేము పోటీపడుతున్న ప్రతి రంగంలో వారు అడ్డుపుల్లలు వేస్తున్నారు" అని భారత వాణిజ్య మంత్రి పేర్కొన్నారు. ఈ ఆరోపణ ఇప్పటిది కాదు. దాదాపు 35 ఏళ్ల క్రితం నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వంలోని వాణిజ్య మంత్రి దినేష్ సింగ్ చేసిన ప్రకటన. 1989లో భారత్‌పై అమెరికా ప్రభుత్వం 'సూపర్ 301' చర్యలపై స్పందన..!

# 'ఇది యవ్వారం'

## అమెరికా గురి ఒకరిపై.. గుచ్చుకొనేది ఇంకొకరికి..!

ఇప్పటి చైనా వలే 1980ల చివర్లో అమెరికా ఆర్థిక వ్యవస్థతో జపాన్ తీవ్ర స్థాయిలో పోటీపడింది. దానిని లక్ష్యంగా చేసుకొని అమెరికా చేపట్టిన చర్యలకు చివర్లో భారత్ బాధిత దేశంగా మారింది. ఇక 2025లో చైనాను టార్గెట్ చేసుకొని ట్రంప్ సర్కారు వాణిజ్య యుద్ధం మొదలుపెట్టింది. వాషింగ్టన్ నుంచి తయారీ రంగాన్ని బీజింగ్ లాగేసుకోవడంతోనే ఈ చర్యలు అని పేర్కొనడం అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు అగ్రరాజ్యం అసలు విషయాన్ని పక్కనపెట్టి భారత్‌పై చర్యలకు నడుం బిగించడం విడ్డూరంగా ఉంది. భారీగా వాణిజ్య మిగులు సాధించిన చైనాకు మినహాయింపులు ఇస్తూ.. భారత్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. నవంబర్ 10 వరకు బీజింగ్‌కు పన్నుల నుంచి ఊరట కల్పించింది. చైనాపై ఆంక్షలు విధిస్తే అంతర్జాతీయ చమురు రేట్లు పెరుగుతాయంటూ అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొనడం మరీ విడ్డూరంగా ఉంది. అమెరికా చర్యలపై ఆ దేశ మాజీ ఎన్ఎస్ఏ జాన్ బోల్టన్ స్పందిస్తూ "చైనా విషయంలో ఉదారంగా ఉండటం.. భారత్‌పై కఠిన వైఖరిని ట్రంప్ అవలంభిస్తున్నారు. రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేయడానికి ఏళ్ల తరబడి అమెరికన్లు పడిన శ్రమ వృథాగా మారింది" అని వ్యాఖ్యానించారు.

### భారత్ సంబంధాలను నాడు దెబ్బతీసిన సూపర్ 301?

1980ల్లో జపాన్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. దీనికి వాణిజ్యంలో అమెరికా ప్రధాన ప్రత్యర్థి. టెక్నాలజీ విషయంలో రెండు దేశాలు సహకరించుకొంటున్నా.. వాణిజ్యం విషయంలో మాత్రం విపరీతమైన పోటీ ఉండేది. అమెరికాతో వాణిజ్యంలో జపాన్‌కు బిలియన్ల కొద్దీ మిగులు ఉండేది. అప్పట్లో అమెరికా పత్రికలు దీనిని తరచూ ఎద్దేవా చేసేవి.

### అమెరికాలో 6,000 మందికి విద్యార్థి వీసాలు రద్దు..!

1981లో రోనాల్డ్ రీగన్ అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టాక.. వాణిజ్య లోటు తగ్గించుకోవడానికి జపాన్ ఆర్థిక వ్యవస్థను తెరవాలని అమెరికా ఒత్తిడి తీసుకురావడం మొదలుపెట్టింది.

పేజీ 2లో ▶

### జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను కొట్టివేయండి:

## హైకోర్టులో కేసీఆర్ పిటిషన్



2లో ▸

## చెక్ డ్యామ్ రెండు నెలల్లోనే ఎందుకు కొట్టుకుపోయిందో సీఎం సమాధానం చెప్పాలి: కేటీఆర్




2లో ▸

# ఉప రాష్ట్రపతి ఎన్నిక..

## ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి: రేవంత్‌రెడ్డి

- హైదరాబాద్: దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు.
- జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.





"ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## సింగరేణికి బంగారు అవకాశం వచ్చింది: సీఎండీ బలరామ్

- కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో సింగరేణి సంస్థ అత్యధికంగా 37.75% రాయల్టీని కోట్ చేసి, ఎల్-1 బిడ్డర్‌గా నిలిచింది.
- కర్ణాటకలోని దేవదుర్గ్‌లో ఉన్న బంగారం, రాగి నిక్షేపాల ప్రాంతంలో సింగరేణి తన అన్వేషణ విభాగాన్ని ఉపయోగించి పరిశోధనలు చేస్తుంది.
- ఈ అన్వేషణ కోసం సుమారు రూ. 90 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఇందులో రూ. 20 కోట్లు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తుంది.



2లో ▸

## విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను వెంటనే తొలగించండి: భట్టి విక్రమార్క



హైదరాబాద్: విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు.

దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## ఫెడరల్ రాజ్యాంగ పీఠికకు మరో చేర్పు

భారత జాతీయ జాగృతిలో కీలక పాత్ర వహించిన వలసపాలన వ్యతిరేక ఆలోచనారంగంలో విశాల దృక్పథమూ, ముందుచూపుతో ప్రశస్త భావాలు ప్రభవించాయి. అయితే 1947లో భారత స్వాతంత్ర్య విజయం అనంతరం వలసపాలనానంతర రాజ్య వ్యవస్థ అత్యున్నత స్థాయిలో అధికార పోరాటం కారణంగా ఆ సమున్నత భావాలలో కొన్ని నిలదొక్కుకోలేకపోయాయి. అధికారంలో పాలుపంచుకోవడంలో ఫెడరల్ కేంద్రం, రాష్ట్రాల మధ్య అనివార్యమైన సర్దుబాట్లు అనేది ఆ భావాలలో ప్రముఖమైనది. మత ప్రాతిపదికన జరిగిన దేశ విభజన, దాని విషమ పర్యవసానాలు ప్రాంతీయమైన రాజకీయ గతిశీలతను కనిపించకుండా చేశాయి. ఆ రాజకీయ శక్తిశీలతే స్వతంత్ర భారతదేశాన్ని ఒక సమాఖ్య రాజ్యంగా రూపొందించే విషయమై వలసపాలన వ్యతిరేక జాతీయవాదులలో వినూత్న ఆలోచనలకు ప్రేరణనిచ్చింది. ప్రజాస్వామ్య సమాజం, సమాఖ్య వ్యవస్థ విషయమై స్వాతంత్ర్య సమర నాయకుల సృజనాత్మక భావాలు స్వతంత్ర భారతదేశ ప్రస్థానంలో సాకారమవలేదు. అవకపోగా అలక్ష్యానికి గురయ్యాయి. ఇపుడు ఆ సమున్నత దార్శనికతల సృజనాత్మక పునరుద్ధరణకు మనం పూనుకోవాల్సిన అవసరమున్నది. భారత రాజ్యాంగ పీఠిక నుంచి 'సెక్యులర్' (లౌకిక), 'సోషలిస్ట్' (సామ్యవాద) అనే పదాలను తొలగించివేసే విషయాన్ని పరిశీలించాలని ఇటీవల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పెద్దలు సూచించారు. ఎమర్జెన్సీ చీకటి రోజులలో ప్రధాని ఇందిర ప్రభుత్వం రాజ్యాంగానికి 42వ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికలో ఆ రెండు పదాలు చేర్చింది. 'సెక్యులర్'ను తొలగించడం, హిందూ గణతంత్ర రాజ్య ఏర్పాటు ప్రతిపాదకులకు ఒక ప్రతీకాత్మక విజయమవుతుంది. 'సోషలిస్ట్'ను చరిత్ర చెత్తబుట్టపాలు చేయడం సామాజిక-ఆర్థిక అసమానతలు అంతు పొంతు లేకుండా పెచ్చరిల్లిపోవడాన్ని నిస్సిగ్గుగా వేడుక చేసుకుంటున్న యుగానికి సముచితమైనది కావచ్చు. సెక్యులరిజం, సోషలిజం రెండిటినీ కేంద్రీకృత రాజ్య వ్యవస్థ అధికారానికి సైద్ధాంతిక ఆధారాలుగా ఇందిరాగాంధీ పరిగణించారు. ఆ దృక్పథంతోనే ఆమె ఆ రెండు భావనలను రాజ్యాంగ పీఠికలో చేర్చారు. అయితే ఈ రెండు సైద్ధాంతిక పునాదులు బీటలు వారడంతో మతపరమైన మెజారిటేరియన్‌వాదం ఆ రెండింటిని కేంద్రీకృత నిరంకుశాధికారాన్ని పెంపొందించుకుని, పటిష్ఠం చేసుకునేందుకు చక్కగా ఉపయోగించుకున్నది. రాజ్యాంగ పీఠికలోని ప్రతీకాత్మకతకు ప్రాముఖ్యత ఉన్నట్టయితే ఆ పీఠిక నుంచి రెండు పదాలను తొలగించడం కాకుండా మరొక పదాన్ని అదనంగా చేర్చడం విజ్ఞతాయుతంగా ఉంటుంది, సందేహం లేదు. నవంబర్ 15, 1948న రాజ్యాంగ సభలో కేటీ షా అధికరణ 1కి ఒక సవరణ ప్రతిపాదించారు. 'ఇండియా షల్ బి ఏ సెక్యులర్, ఫెడరల్, సోషలిస్ట్ యూనియన్ స్టేట్స్'గా ప్రకటించాలని ఆ సవరణ పేర్కొన్నది. ఆ దశలో రాజ్యాంగ పీఠికపై ఇంకా చర్చ ప్రారంభం కాలేదు. మొదటి అధికరణను సవరించడం ద్వారా భావి భారత్ స్వరూపస్వభావాలకు ఒక స్పష్టత నివ్వాలని కేటీ షా భావించారు. 'అధికరణ 1లోని 'యూనియన్' అనే పదం ఏక కేంద్రక ప్రభుత్వం (యూనిటరీ గవర్నమెంట్ ) అని భావించడానికి దారితీయకూడదు. ఎవరూ అలా పొరపడకుండా ఉండాలంటే మొదటి అధికరణలోని మొదటి నిబంధనలోనే 'ఫెడరల్ యూనియన్' అని స్పష్టం చేయాలని నేను భావిస్తున్నానని' షా అన్నారు.కేటీ షా ప్రతిపాదనకు డాక్టర్ అంబేద్కర్ రెండు అభ్యంతరాలు తెలిపారు. 'రాజ్యాంగం అనేది రాజ్య వ్యవస్థలోని వివిధ విభాగాలను క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించిన ఒక వ్యవస్థ' అని ఆయన అన్నారు. 'ప్రభుత్వ విధానం ఏమిటి? సమాజాన్ని ఎలా వ్యవస్థీకరించాలి మొదలైన విషయాలను రాజ్యాంగం నిర్దేశించదు' అని అంబేద్కర్ అన్నారు. 'సోషలిస్ట్' అనే పదానికి సంబంధించినంతవరకు షా సవరణ అనవసరం' అనేది అంబేద్కర్ రెండో ఆక్షేపణ. అయితే 'సెక్యులర్', 'ఫెడరల్' అనే పదాల గురించి ఆయనేమీ చెప్పలేదు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు తమ సారంలోను, లక్ష్యంలోను సామ్యవాద స్ఫూర్తిలేనివి అయితే సామ్యవాదం మరింకేమవుతుందనేది నేను అర్థం చేసుకోలేకపోతున్నాను' అని అంబేద్కర్ అన్నారు. 'ఫెడరల్' అనే పదాన్ని చేర్చాలన్న కేటీ షా వివేకవంతమైన సూచనను రాజ్యాంగ సభ తిరస్కరించిందని మరి చెప్పనవసరం లేదు. దీనిపై మహబూబ్ అలీ బైగ్ అనే సభ్యుడు ప్రతిస్పందిస్తూ 'ముసాయిదా రాజ్యాంగ నిర్మాతల మనసులో ఏక కేంద్రక ప్రభుత్వ భావన ఉండి ఉంటుందని, అయితే దాన్ని వారు సమాఖ్య అని చెప్పుతున్నారని' విస్మయం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం యూనిటరీ ప్రభుత్వంగా కాకుండా ఫెడరల్ ప్రభుత్వంగానే ఉండితీరాలి. భవిష్యత్తులో అధికార లాలసులు ఏక కేంద్రక ప్రభుత్వాన్ని ఫాసిస్ట్ లేదా సంపూర్ణ నియంతృత్వ ప్రభుత్వంగా మార్చివేసేందుకు అవకాశమున్నదని పేర్కొంటూ కనుక మనం ఇప్పుడే ఫెడరేషన్ అనే సరైన మాటను చేర్చితీరాలని ప్రతిపాదించారు. బైగ్ ప్రతిపాదించిన ఈ సవరణ కూడా తిరస్కృతమయింది.
కేటీ షా చాలా పట్టుదల మనిషి. అధికరణ 1లోని మొదటి నిబంధనకు ఆయన మరో సవరణ ప్రతిపాదించారు. అన్ని రాష్ట్రాలు సమమైనవే అన్నది ఆ సవరణ సారాంశం. ఈ కొత్త సవరణను ప్రతిపాదిస్తూ తన తొలి సవరణ ప్రతిపాదనపై డాక్టర్ అంబేద్కర్ అభ్యంతరాలను త్రోసిపుచ్చారు. 'రాజ్యాంగం అనేది ప్రభుత్వంలోని వివిధ విభాగాలను క్రమబద్ధం చేసే వ్యవస్థ మాత్రమే' అన్న విషయాన్ని తాను వినడం ఇదే మొదటిసారి అని షా అన్నారు. 'ఇండియన్ యూనియన్ నిజమైన సమాఖ్య రాజ్యంగా ఉండి తీరాలంటే అందులో అంతర్భాగంగా ఉన్న అన్ని రాష్ట్రాలు ఎటువంటి మినహాయింపులు లేకుండా సమమైనవే అన్న విషయాన్ని రాజ్యాంగంలో చేర్చడం చాలా చాలా ముఖ్యమని కేటీ షా నొక్కి చెప్పారు. షా సవరణతో పాటు దాన్ని సమర్థిస్తూ హరివిష్ణు కామత్ ప్రతిపాదించిన సవరణను కూడా రాజ్యాంగ సభ తిరస్కరించింది. సుభాస్ చంద్రబోస్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా 1938లో ఏర్పాటు చేసిన జాతీయ ప్రణాళికా సంఘంలో చేరాలని రాధాకమల్ ముఖర్జీ, మేఘనాథ్ సాహాతో పాటు కేటీ షాను కూడా ఆహ్వానించారు. తమ తమ రంగాలలో మేరునగ శిఖరాలు అయిన ఈ ముగ్గురు విద్యావేత్తలు పరిపూర్ణ సమాఖ్యవాదులు. స్వాతంత్ర్య సమరంలో సుభాస్ బోస్, పండింట్ నెహ్రూ ఇరువురితోను షా సన్నిహితంగా కలిసి పనిచేశారు. 1952లో ప్రథమ సార్వత్రక ఎన్నికలలో కేటీ షా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి చెప్పుకోదగిన ప్రముఖుడు కానప్పటికీ షా పరాజితుడు అయ్యారు. డాక్టర్ అంబేద్కర్ సైతం ఆ ఎన్నికలలో అనామక కాంగ్రెస్ అభ్యర్థి చేతుల్లో ఓడిపోయారు. 1952లో రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలలో కేటీ షా స్వతంత్ర అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థి రాజేంద్రప్రసాద్‌పై పోటీచేసి ఓడిపోయారు. జాతీయ ప్రణాళికా సంఘంలో షాకు సహచరుడు, బెంగాల్ నుంచి లోక్‌సభకు ఎన్నికైన మేఘనాథ్ సాహా రాష్ట్రపతి పదవి ఎన్నికలలో పోటీ చేయమని కేటీ షాను ప్రోత్సహించారు. వలసపాలన వ్యతిరేక పోరాట ఆశయాలు, లక్ష్యాలకు విజేత కంటే ఎక్కువగా నిబద్ధుడు అయినప్పటికీ కేటీ షా ఓడిపోయారు.రాజ్యాంగ పీఠికలోని మాటలు మనోరంజితమైనవీ, స్ఫూర్తిదాయకమైనవీ. 'ఫెడరల్' అనే మాటను అదనంగా చేర్చడం వల్ల ఆ భావనలు మరెంతో అర్థవంతమవుతాయి. సమాఖ్య విధానాన్ని చిత్తశుద్ధితో అమలుపరచాల్సిన అవసరమున్నది. త్వరలోనే దేశ వ్యాప్తంగా జనాభా గణన జరగనున్నది. ఆ తరువాత నియోజకవర్గాలను పునర్ వ్యవస్థీకరిస్తారు.

## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి



ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధికార పక్షం విజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి.
" దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓ అభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి" అని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.

### ఉస్మానియా వర్సిటీ నుంచి..

జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1946 జులైలో జన్మించిన ఆయన 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. అనంతరం అదే ఏడాది డిసెంబర్ 27న బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు సీజేగా పని చేశారు. 2007-11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగాను సేవలందించిన ఆయన.. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు. వ్యక్తిగత కారణాలతో ఏడు నెలల్లోనే ఆ పదవికి రాజీనామా చేశారు.
మరోవైపు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించిన ఎన్డీయే.. ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేసి మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అంతకుముందు భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా విపక్షాలు కూడా అభ్యర్థిని ప్రకటించడంతో రాధాకృష్ణన్, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిల మధ్య పోటీ అనివార్యమైంది.

## ఎన్నికల వ్యవస్థ బలోపేతానికి.. ఆర్నెళ్లలో 28 రకాల చర్యలు: ఈసీ




ఓట్ల చోరీ వంటి ఆరోపణలతో ఎన్నికల సంఘాన్ని ప్రతిపక్షాలు లక్ష్యంగా చేసుకున్నాయి. బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ పైనా ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ పరిణామాల నడుమే ఈసీ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల ప్రక్రియను మరింత మెరుగుపర్చడం, క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా గత ఆరు నెలల్లో 28 రకాల చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. మరణాల నమోదు డేటాను అనుసంధానించడం ద్వారా క్షేత్రస్థాయి ఎన్నికల అధికారులకు మృతి చెందిన ఓటర్ల గురించి సకాలంలో సమాచారం అందుతుందని తెలిపింది.
ఎన్నికల ప్రక్రియ బలోపేతానికి.. భాగస్వామ్యపక్షాలతో సంప్రదింపులుబీ ఎన్నికల వ్యవస్థ బలోపేతం, ప్రక్షాళనబీ సాంకేతికత వినియోగం పెంపుబీ ఓటర్ల జాబితాలను సరిచేయడంబీ ఓటింగ్ ప్రక్రియను సులభతరం చేయడంబీ ఈసీ సామర్థ్యాలను పెంపొందించడం వంటి విభాగాల్లో చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. బిహార్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను కీలక సంస్కరణగా పేర్కొంది. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లు లేకుండా చూసుకోవడమే ఈ ప్రక్రియ ప్రధాన లక్ష్యమని చెప్పింది.
ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఎన్నికల సంఘం ఇటీవల ఖండించిన విషయం తెలిసిందే. తమకు ఎలాంటి భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఓటర్లపై నకిలీలనే ముద్రవేసే ఎత్తులను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలపై రాహుల్ గాంధీ వారం రోజుల్లోపు అఫిడవిట్ సమర్పించాలని, లేనిపక్షంలో వాటిని నిరాధారమైనవిగా పరిగణిస్తామన్నారు.

### జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను కొట్టివేయండి:

## హైకోర్టులో కేసీఆర్ పిటిషన్

మొదటి పేజీ తరువాయి

హైదబాద్: కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టుపై 14.03.2024న జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే.

## చెక్ డ్యామ్ రెండు నెలల్లోనే ఎందుకు కొట్టుకుపోయిందో సీఎం సమాధానం చెప్పాలి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం గుడిబండ పెద్దవాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ రెండు నెలల్లో ఎందుకు కొట్టుకుపోయిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన .. ఎస్ఎల్‌బీసీ సొరంగం తవ్వడం చేతకాదు, సుంకిశాల రిటైనింగ్ వాల్ సరిగా కట్టే పరిస్థితి లేదని ఆక్షేపించారు. చివరికి చెక్ డ్యామ్‌ను కూడా నిర్మించలేని కాంగ్రెస్ నేతలు.. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద జల్లడం సిగ్గుచేటని మండిపడ్డారు. గుడిబండ పెద్దవాగుపై కాంగ్రెస్ కాంట్రాక్టర్ నిర్మించిన చెక్ డ్యామ్ రెండు నెలల్లోనే ఎందుకు కొట్టుకుపోయిందో సీఎం సమాధానం చెప్పాలన్నారు. నాసిరకం పనులు చేసి రైతులు తీవ్రంగా నష్టపోయేందుకు కారణమైన ప్రతి ఒక్కరిపై సర్కారు చర్యలు తీసుకొని బాధితులను ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## సింగరేణికి బంగారు అవకాశం వచ్చింది: సీఎండీ బలరామ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించింది. బంగారం, రాగి గనుల అన్వేషణకు లైసెన్స్ దక్కించుకుంది. కర్ణాటకలోని దేవదుర్గ్‌లో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 37.75శాతం రాయల్టీని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్-1 బిడ్డర్‌గా నిలిచిందని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయం సాధించినట్టు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణ పూర్తి చేస్తామని సీఎండీ బలరామ్ స్పష్టం చేశారు.
కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలం వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం దాదాపు రూ.90 కోట్లు వ్యయం అవుతుండగా..అందులో రూ.20 కోట్లు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా చెల్లిస్తుంది.

## కాంగ్రెస్‌ను అభాసుపాల్జేయాలని ఆ రెండు పార్టీల కుట్ర: మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్: రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మీద అక్కసుతో రాష్ట్రానికి రావాల్సిన వాటా ఇవ్వట్లేదని ఆరోపించారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని విమర్శించారు.
" కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. భాజపా, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయి. కాంగ్రెస్‌ను అభాసుపాల్జేయాలని కుట్ర చేస్తున్నాయి. ఇప్పటికే యూరియా కోసం సీఎం రేవంత్, మంత్రి తుమ్మల కేంద్రానికి లేఖ రాశారు. రైతులు ఆందోళన చెందవద్దు" అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# 'ఇది వ్యాపారం'

మొదటి పేజీ తరువాయి

కానీ, 1988లో జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్ హయంలో కఠిన చర్యలు చేపట్టింది. ఆ దేశం ఓమ్ని బస్ ట్రేడ్ అండ్ కాంపిటేటీవ్‌నెస్ యాక్ట్, 1974 అమెరికా ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 సవరణలను తీసుకొచ్చింది. అసమంజస వాణిజ్య విధానాలు చేస్తున్న దేశాలను గుర్తించి వాణిజ్య ఆంక్షలు విధించింది. సెక్షన్ 301ను 'సూపర్ 301'గా పిలవడం మొదలుపెట్టారు. మొదట్లో జపాన్ దీని లక్ష్యంగా మారింది. అప్పట్లో పారిశ్రామిక వేత్త అయిన డొనాల్డ్ ట్రంప్ కూడా జపాన్ అమెరికన్ల రక్తం పీల్చేస్తోందని విమర్శించినట్లు 2019లో సీఎన్ఎన్ పేర్కొంది.

### ఆ తర్వాత భారత్‌పై గురిపెట్టి..

1989 మే నెలలో సూపర్ 301 దేశాల జాబితాను అమెరికా విడుదల చేసింది. దీనిలోని 8 దేశాల్లో జపాన్, బ్రెజిల్, భారత్ ఉన్నాయి. అప్పట్లో అమెరికాతో వాణిజ్యం కారణంగా భారత్‌కు కేవలం 690 మిలియన్ డాలర్లు మాత్రమే మిగిలేవి. ఇక జపాన్‌కు బిలియన్ల డాలర్ల లబ్ధి ఉండేది. ఆ తర్వాత రాజీవ్ ప్రభుత్వం అధికారం కోల్పోయి వీపీ సింగ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఆయన కూడా రాజీవ్ వలే అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. భారత్‌కు అత్యాధునిక టెక్నాలజీ రాకుండా, ఎగుమతులను నిలిపివేయడంతో వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. భారత్ బీమా రంగంలోకి అమెరికా కంపెనీలకు అనుమతి, సినీరంగం, హోం వీడియోస్ మార్కెట్లో అవకాశాలు, అగ్రరాజ్య కంపెనీలు ఇక్కడ సంస్థల్లో 50శాతం కంటే వాటాలను కొనుగోలు చేయడానికి అవకాశం వంటివి కీలక డిమాండ్లుగా ఉన్నాయి. భారత్ మాత్రం చాలా సహనంగా ఓపిక పట్టింది.

### పరిస్థితి ఎలా మారిందంటే..

అమెరికాలోని ఓ చట్టం కారణంగా భారత్‌పై ఆంక్షల్లో జాప్యం జరిగింది. అప్పట్లో ఏ దేశంపైన అయినా చర్యలు చేపట్టాలంటే యూఎస్‌టీఆర్ దర్యాప్తు చేపట్టి.. సదరు దేశం వల్ల అమెరికా కంపెనీలు ఎంత నష్టపోతున్నాయో గుర్తించాలి. దీని వల్ల కొంత జాప్యం చోటు చేసుకొంది. 1990 ఏప్రిల్‌లో చర్చల కారణంగా సూపర్ 301 జాబితా నుంచి జపాన్, బ్రెజిల్‌ను తప్పించారు. భారత్ మాత్రం కొంతకాలం కొనసాగింది. అయితే భారత్‌పై చర్యలు మాత్రం తీసుకోలేదు. ఆ తర్వాత పీవీ నరసింహారావు ప్రభుత్వం భారతలో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చింది. దీంతో మన మార్కెట్లు తెరుచుకోవడంతో భారత్ తప్పించుకొంది.
అమెరికా హఠాత్తుగా సంబంధం లేని దేశాలపై చర్యలకు తెగబడుతుందనడానికి సూపర్ 301 ఓ బలమైన ఉదాహరణగా నిలిచింది. నాడు జపాన్ కోసం నేడు చైనా కోసం మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో చివరికి భారత్ లక్ష్యంగా మారింది.

## మేడ్చల్ వద్ద నిన్న భారీ ట్రాఫిక్ జామ్



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

నిన్న మంగళవారం మేడ్చల్ జాతీయ రహదారి 44 పై విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మేడ్చల్ నుండి భారత్ పెట్రోల్ పంప్ వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర వాహనాలు రెండు గంటలుగా స్తంభించిపోయాయి.ఈ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

## మేడ్చల్ లో అక్రమ కేబుల్ వైర్ల తొలగింపు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**




అనుమతి లేకుండా మేడ్చల్ లో విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన ప్రైవేటు సంస్థల కేబుల్ వైర్లను విద్యుత్ శాఖ అధికారులు సోమవారం తొలగించారు.ఇటీవల రామంతాపూర్లో జరిగిన సంఘటన నేపథ్యంలో, మేడ్చల్ పట్టణంలోని వీధులు, కాలనీలలోని విద్యుత్ స్తంభాలకు కుప్పలు తెప్పలుగా ఏర్పాటు చేసిన అనధికారిక కేబుల్ వైర్లను అధికారులు తొలగించారు.

## పొంగిపొర్లుతున్న మల్కాపూర్ చెరువు

– వాహనదారులకు హెచ్చరిక



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ గ్రామ మల్కాపూర్ చెరువు, గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నిండుకుండలా మారింది. మంగళవారం ఉదయం నుండి చెరువు అలుగు పారడం ప్రారంభించింది. నీటి మట్టం పెరుగుతున్నందున, అలుగు మరింత పెరిగే అవకాశం ఉందని, ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ పోలీస్ శాఖ సూచించింది.

## కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సంజయ్



**కొండబత్తిని అమర్ నాథ్, కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, మండల పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద రూ. 75,08,700 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడి, వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

## మెటుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో మంగళవారం వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ కళాంజలి స్టూడియో యజమాని గుండ రాకేష్ ను లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వెల్ముల శ్రీనివాస్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ జైపాలరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపిన సుల్తాన్పూర్ గ్రామస్తులు..

**కరపత్రం ప్రతినిధి రేగొండ ఆగస్టు 19**

గోరి కొత్తపల్లి మండలంలోని సుల్తాన్పూర్ గ్రామము నుండి వెంకటేశ్వర్ల పల్లెకు పోయే రహదారి బురదమయంగా మారడంతో మంగళవారం గ్రామస్తులు రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి సుల్తాన్పూర్ నుండి వెంకటేశ్వర పల్లెకు పోయే రోడ్డు అద్వానంగా తయారై బురదమయంగా మారి ప్రజలు నడవలేని పరిస్థితిలో ఉండడంతో ఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న ఆలకించకపోగా నిర్లక్ష్యం చేసి ఉండడంతో రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలుపుతున్నామని తెలిపారు.

## మెటుపల్లి మార్కండేయ మందిరానికి విరాళం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో శ్రీ శివ భక్త మార్కండేయ మందిర నిర్మాణానికి స్వర్గం రమేష్ తన తండ్రి శంకర్ పేరుతో రూ. 50,116 విరాళం అందించారు. ఈ విరాళంతో ఆయన మందిర పునర్నిర్మాణంలో రాజపోషకులుగా సభ్యత్వం పొందారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారాం మాట్లాడుతూ, రమేష్ కుటుంబానికి శ్రీ శివభక్త మార్కండేయ గణపతి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## మెటుపల్లిలో మున్సిపల్ కమిషనర్ పర్యటన

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ మోహన్ పలు వార్డులలో పారిశుద్ధ్య పనులను, వర్షపు నీటి ప్రవాహ మార్గాలను మంగళవారం పరిశీలించారు. 7, 18, 20, 22 వార్డులలో డ్రైనేజీ పనులను పర్యవేక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలని ఆయన ఆదేశించారు. వార్డు ఆఫీసర్లు శిథిల గృహాలను గుర్తించి ఖాళీ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ వ్యవస్థాపకులు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులు క్యాతం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు పసునూరి సురేందర్, ప్రధాన కార్యదర్శి మగ్రిపల్లి మురళి, కోశాధికారి రాఘవేంద్రతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## దాల్చిన చెక్కతో అద్భుతాలు



**గజెల్లి రాజేంద్ర ప్రసాద్, సోషల్ అనలిస్ట్ కోరుట్ల**

దాల్చిన చెక్కతో వర్షాకాలంలో మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది రోగ నిరోధక శక్తిని పెంచి వర్షాకాలంలో వచ్చే జలుబు, దగ్గు, ఇన్ఫెక్షన్ను దూరం చేస్తుంది. అలాగే శరీరానికి అవసరమైన వేడిని కూడా అందిస్తుంది. ఉదయం పరిగడుపున తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనితో టీ చేసుకుని తాగడం వల్ల రుతుక్రమంలో వచ్చే నొప్పిని కూడా అదుపు చేస్తుంది.

## ఆత్మకూర్ వాగు ఇసుక రవాణాకు అనుమతి

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**



జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం ఆత్మకూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో కథలాపూర్ మండలంలో నిర్మిస్తున్న సూరమ్మ ప్రాజెక్టు కోసం ఆత్మకూర్ గ్రామ వాగు నుండి ఇసుక తరలించడానికి జిల్లా కలెక్టర్ అనుమతితో అధికారులు అనుమతి ఇచ్చారు. ఈ ప్రభుత్వ అనుమతితో జరిగే ఇసుక రవాణాను ఎవరైనా అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు అధికారులు తెలిపారు. ఈ సభకు మెట్పల్లి ఎమ్మార్వో, ఆర్ఐ, ఎస్ఐ కిరణ్ కుమార్ హాజరయ్యారు.

## ఘనంగా కొండా సురేఖ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

– దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఆగస్టు 19**

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రం లో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో అర్చన, పూజ కార్యక్రమాలు చేసిన తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దేవస్థాన చైర్మెన్ మాట్లాడుతు కొండాసురేఖ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజా పాలనలో ప్రజలకు సేవ చేసేభాగ్యం కల్పించాలని ఆ దేవుణ్ణి కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, పజిల్ రెహమాన్, రమేష్, తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సతీష్, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని వృధా చేయకండి.. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట: ఆగస్టు 19**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటిని నిల్వ చేసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు వచ్చేటప్పుడు తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని వృధా చేయకుండా వాటికి క్యాప్ లు బిగించాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీరు అధిక స్పీడ్ తో వస్తాయని, అదే మాదిరిగా ఆఫ్ చేసినప్పుడు రివర్స్ లో కూడా ప్రజలు వాటర్ లో వేసిన, ఇంటి ముందు డ్రైనేజ్ లో వేసిన పైప్ నుండి నీటిని వెనక్కి తీసుకొని, పైప్ లోనే స్టోర్ చేసుకుంటాయని, నీటిని మళ్ళీ విడుదల చేసినప్పుడు తిరిగి అదే పైపు నుండి నీరు వచ్చి దానిని సేవించిన వారికి రోగులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు గమనించి పైపులకు డమ్మీలు బిగించుకోగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మీ ఇంటి చుట్టూ పరిసరాలలో కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, వారంలో రెండు రోజుకు డ్రై డే నిర్వహించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రగాఢ సానుభూతి తెలిపిన నారా చంద్రబాబు నాయుడు (ముఖ్యమంత్రి)

**జూబ్లీహిల్స్, హైదరాబాద్ కరపత్రం ప్రతినిధి ఆగస్టు 19.**



తెలుగు దేసం పార్టీ వ్యవస్థాపకులు, మహానటుడు సీనియర్ ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ (73) దీర్ఘకాలిక అనారోగ్యంతో ఈ రోజు ఉదయం పరమపదించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జూబ్లీహిల్స్లోని వారి నివాసానికి చేరుకుని, పద్మజ పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణరెడ్డి కూడా నివాళులర్పించి, కుటుంబానికి ఆప్తబంధువును కోల్పోయిన ఈ కష్టసమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## కానుకుంట PHC ఆకస్మిక తనిఖీ చేసిన సంగారెడ్డి డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**





పి.హెచ్.సి మరియు ఎం.డి.ఏ ప్రోగ్రాంలో భాగంగా, సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో ఇల్లిల్లూ సర్వే చేస్తున్న సిబ్బందిని కలిసి, ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా డిప్యూటీ DMHO డాక్టర్ శ్రీమతి సంధ్య గారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో వసతులను అన్నిటిని తనిఖీ చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ ప్రతిమ మేడం, నర్సింగ్ ఆఫీసర్ స్వర్ణలత మరియు ఎం.పీ.హెచ్.ఈ.ఓ వై.దుష్యంతరావు మరియు వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వీరితో పాటు NGO μS తరపున విజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం ఆగస్ట్ 20 2025

# ఆపరేషన్ కగారును నిలిపివేయాలి

## – వరంగల్ బహిరంగ సభ కరపత్రం,పోస్టర్ ఆవిష్కరణ..

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 19**
ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24 ఆగస్టున అంబేద్కర్ భవన్ వరంగల్లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ... ఉమ్మడి హనుమకొండ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద. వేదిక జిల్లా కో కన్వీనర్ కొత్తూరు ఇంద్రసేన ఆధ్వర్యంలో కరపత్రం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఇంద్రసేన మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిరసిస్తూ ఆపరేషన్ కగారును నిలిపివేసి పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని, తక్షణమే కాలుపుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ 1/70 యాక్ట్ అమలు చేయాలన్నారు.



కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు మాట్లాడుతూ అటవీ హక్కుల పరిరక్షణ చట్టం పెస చట్టం గ్రామసభ తీర్మానాలు అమలు పర్చాలని ఆదివాసులను చంపే హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు.తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కర రాజు మాట్లాడుతూ ఈ దేశ సంపదపై హక్కు కొంతమంది కార్పోరేట్లకు మాత్రమే లేదని ఈ దేశ సంపద దేశ ప్రజలందరిదని అన్నారు. ఆగస్టు 24వ, తేదీన అంబేద్కర్ భవన్ హనుమకొండలో వరంగల్ ఆదివాసి హక్కుల సంఘీభావ పోరాట వేదిక నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని, వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, మహిళా దళిత సంఘాలు,

అందరు కూడా పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మార్త రవీందర్ ఆర్టిసి ఠాగూర్ సింగ్ ఆర్టిసి జేఏసీ చైర్మన్.ప్రభాకర్ ఆర్టీసీ సంఘ నాయకులు. శ్రీనివాస్, తాళ్లపల్లి. కుమారస్వామి, న్యాయవాది సత్తిరెడ్డి భారత్ బచావో, సదానందం భారత్ బచావో, గజవెల్లి మురళి ఏబీఎంఎస్ నాయకులు,పెట్టం కుమారస్వామి టీపీఎఫ్ హన్మకొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, మహేందర్ రెడ్డి భారత్ బచావో నాయకులు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అరల్లి మల్ల గౌడ్, ప్రధాన కార్యదర్శి అయిందాల అంజన్న ,టిపిఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లూరి ప్రవీణ్ కుమార్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి,బండి రమేష్ న్యాయవాది, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మేధావులు ప్రజాస్వామికవాదులు కార్మికులు కర్షకులు మహిళ దళిత సంఘాల నాయకులు సంఘాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం లో ఫోటోగ్రాఫర్లకు సన్మానం.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 19**
186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మంగళవారం రోజున పలువురు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ లను ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఫ్రెండ్స్ కల్చరర్ అకాడమీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించచడం అంత సులభం కాదన్నారు. ఫోటోలు ఓ తీయని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. మన గతాన్ని, అందుకు సంబంధించిన జ్ఞాపకాలను గుర్తు కు తీసుకువచ్చే ఏకైక ఆధారం ఫోటో చిత్రలేనన్నారు. కళాత్మక నైపుణ్యం క్షణాల్లో ఆలోచించే విధంగా ఫోటోలు ఉంటే , . ఆ ఫోటోలు చిరస్థాయిలో నిలిచిపోతాయని ,అవే మన్నపకాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బండి సంపత్ కుమార్ , శానగోండ వాసు, బండ రమణారెడ్డి , మాజీ కార్పొరేటర్ అనుప్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు.



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
జ్ఞాపకాలను పదిలం చేసేది ఫోటో. మాజీ మేయర్ సునీల్ రావు ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు అందమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, వెలకట్టలేని దృశ్యాలను పదికాలాలపాటు పదిలంగా మన కళ్ళ ముందు ఉంచేదే ఫోటోగ్రఫీ అని బిజెపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ తిరుమల్ నగర్ లోని రవివర్మ స్టూడియోలో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరై ఫోటో కెమెరా పితామహుడు లూయిస్ డాగెర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ఫోటోగ్రాఫర్లను సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ వై.సునీల్ రావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవ జీవితంతో ఫోటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉందని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వచ్చిన మార్పులను గుర్తు చేసుకున్నారు. మధురస్మృతులను ఎప్పటికీ జీవితకాలం గుర్తుండేలా చేసేవాళ్ళు, సమాజాన్ని జాగృతం పరిచే వాళ్ళు ఫోటోగ్రాఫర్లని కొనియాడారు. చరిత్రను చాటి చెప్పేది,చరిత్ర ఆనవాళ్లు కాపాడేది ఫోటోలు , ఫోటోగ్రాఫర్స్ అని అన్నారు. జిల్లాలోని ఫోటో, వీడియో గ్రాఫర్స్ అందరికీ వరల్డ్ ఫోటోగ్రఫీ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గాలిపెల్లి రవివర్మ, విరాట్, గిరీష్, కనపర్తి శ్రీనివాస్, కౌశిక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు. సభ్యులు







**కరపత్రం ప్రతినిధి వేములవాడ ఆగస్టు 19**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ మరపురాని తీపిగుర్తులుగా మిగిలే చిహ్నాలనే ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చుకుని చిత్రాలుగా అందించి మాచిన్నతనం నుండి ఫోటోగ్రఫీ వృత్తిలో జీవిస్తున్న వీరు ఎన్నో మధురమైన అనుభూతులను అందించే విధంగా ఫోటోలు తీసి అందించారని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా వేములవాడ పట్టణ ఫోటోగ్రాఫర్లు మ్యాన వెంగయ్య, మ్యాన దేవయ్య, బాబుజానీ, చల్లా లక్ష్మణ్, నారకట్ల మధు, మరియు మ్యాన భూమయ్య గార్లను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు డాక్టర్. బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఫోటోగ్రాఫర్లను గుర్తించి ట్రస్ట్ ద్వారా సన్మానించడం ఎంతో ఆనందంగాఉందనీ, నాటి ఫోటోగ్రఫీ విలువలు నేడు లేవని ఆరోజుల్లో ఫోటోగ్రాఫరును ఒక కుటుంబ సభ్యునిగా గుర్తించేవారని, ఇప్పుడున్న టెక్నాలజీ అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక మొబైల్ ఫోనులతో ఫోటోలు దిగుతూ ఉన్నారని, దాంతో ఫోటో గ్రాఫర్ల జీవన విధానం కష్టతరంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, పొలాస రాజేందర్, గొంద ప్రసాద్ సగ్గు రాహుల్ సీనియర్ ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు

# ఇండో - నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ లో కృష్ణవేణి విద్యార్థి హవా







**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 19:**
హైదరాబాద్ లో ఆదివారం జరిగిన ఇండో -నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ -2025 పోటీల్లో గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి సాయి రోషన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. దాదాపు 2800 మంది విద్యార్థులు పాల్గొన్నా ఈ పోటీల్లో అసమాన ప్రతిభను కనబరిచిన విద్యార్థికి ప్రిన్సిపాల్ శైలజ, కోచ్ చందు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ట్రోఫీ, బంగారు పతకం, సర్టిఫికేట్ బహుకరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

# రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం.



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
యూరియాను బ్లాక్ మార్కెట్ చేస్తూ, దళారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు.యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది.బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్.వానాకాలం పంటలకు సాగుకు సరిపడా యూరియా అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు అర గోస పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించాల్సిన కోటా ప్రకారం సరిపడా ఎరువులను అందిస్తున్న ప్రభుత్వం రైతులకు సక్రమంగా యూరియాను సరఫరా చేయలేకపోతుందన్నారు. ముఖ్యంగా యూరియా ను కొంతమంది బ్లాక్ మార్కెట్ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దీంతో యూరియాను బ్లాక్ మార్కెట్ చేసే దళారులు రెచ్చిపోతున్నారని , యూరియా విషయంలో తీవ్ర కొరతను సృష్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తు, నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి శతవిధ ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా యూరియా కొరత ఇక్కడ ఎందుకు ఉంటుందని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో రామగుండం లాంటి ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించి యూరియా కొరత లేకుండా చూడడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయాన్ని ముఖ్యంగారైతులు గ్రహించాలన్నారు. యూరియా విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా విషయంలో రాజకీయాలు మానుకొని , రైతులను గోస పెట్టకుండా సరిపడా యూరియాను అన్నదాతలకు అందించడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజల వద్దకే పోలీస్ కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ క్రాంతి కుమార్

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఆగస్టు 19**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోసిరిసేడు గ్రామ శివారు లో రైతు కూలీలతో ఇల్లందకుంట సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్. రైతు కూలీలతో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పాత ఇంటి గోడలు వర్షాల వల్ల తడిసి ఉంటాయని వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల కాడికి వెళ్లే సమయంలో కరెంటు స్తంభాల కాడ మోటార్ ఆన్ చేసే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని వాగులు వంకలు కుంటలు చెరువుల దరి చేరకుండా ఉండాలని అలాగే వర్షాల సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సైబర్ మోసాలపై , లోన్ యాప్ లపై, బెట్టింగ్ యాప్ లపై, డ్రగ్స్ గంజాయి పై అవగాహన కల్పించారు.




# ఇయ్యాల టోకెన్..రేపు బస్తా

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
మెదక్ జిల్లామాసాయిపేట ఆగస్టు పంటలు పండించడానికి రెక్కల కష్టం చేస్తూ పెట్టుబడి కోసం పాట్లు పడుతున్న రైతులకు యూరియా కొరత రాష్ట్రంలో తీవ్రంగా వేధిస్తున్నధని మాసాయిపేట సహకార కేంద్రం వద్ద బారులు తీరి యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు,యూరియా కోసం టోకెన్లు జారీ చేయడం ,మరుసటి రోజు లేదంటే ఆపై యూరియా వచ్చిందని తెలియగానే సొసైటీ వద్దకు వెళ్లి యూరియా తెచ్చుకోవడంతోనే కాలమంతా గడిచిపోతుంది ఆమె అన్నారు,రాష్ట్రంలో వర్షాలుసంవృద్ధిగా కురుస్తున్న తరుణంలో వరినాట్లు చివరి దశకు వచ్చి , వరి,



మొక్కజొన్న ,పత్తి పంటలకు కావలసిన యూరియా దొరకక వ్యవసాయ కేంద్రాల చుట్టూ రైతులు తిరుగుతూ తీవ్ర ఇబ్బందులకులు గురవుతున్నారని..ప్రస్తుత వర్షాకాల సీజన్ లో రైతులకు ఎంత యూరియా అవసరమో అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు,గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కూడా రైతులకు యూరియా కొరత రానివ్వలేదన్నారు,షరతులు లేకుండా రైతులకు యూరియా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కి మరియు డీ.ఏ.ఓ కు చర వాణి ద్వారా సూచించారు ఆమె వెంట మాసాయిపేట మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మాసాయిపేట మాజీ సర్పంచ్ చిట్టిమల్ల నాగరాజు, మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ శంకర్,యాదగిరి,మాజీ వార్డు సభ్యులు పవన్,సంతోష్ ,బెస్త షేకులు,యాదగిరి,కాలేష్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు